ఆంధ్రజ్యోతి

# 'నాట్స్' తెలుగు సంబరాలకు తరలివస్తున్న పలువురు ప్రముఖులు

న్యూజెర్సీ, జులై 1 : ఇటీవల ఆవిర్భవించిన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) 'అమెరికా తెలుగు సంబరాలు' పేరిట వేడుకల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. అర్లాండోలోని అరెంజ్ కంట్రీ కన్వెన్షన్ సెంటర్‌లో జులై 2 నుంచి 4వరకూ నిర్వహించనున్న ఈ సంబరాలకు అతిరథ మహారథులు తరలి రానున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చిదాత్మానంద, ఆర్థికవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్య స్వామి ఈ సంబరాలకు విశిష్ట అతిథులుగా హాజరు కానున్నారు. ఇంకా సినీనటులు శ్రీకాంత్, తారకరత్న, సాయికుమార్, ఆహూతి ప్రసాద్, వందేమాతరం శ్రీనివాస్, గజల్ శ్రీనివాస్, తనికెళ్ళ భరణి, మమతా మోహన్‌దాస్, పార్వతి మెల్టన్, కాజల్, సంజన, శియ, నికిత, హేమ, జయలలిత, సన, ఉదయభాను తదితరులు ఈ సంబరాల్లో తళుక్కున మెరవనున్నారు. గవర్నర్ చార్లీ క్రిస్ట్ ఈ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేయనున్నారు. ఇంకా పలువురు సినీతారలు, రాజకీయ ప్రముఖులు, సాహితీ మూర్తులు, ఆధ్యాత్మిక వేత్తలు కూడా ఈ సంబరాల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు వివరించారు.